రాజమహేంద్రవరం,అక్టోబరు-06:క్రీడలకు,చదువులకు పేదరికం ఎట్టి పరిస్థితుల్లో ఆటకం కాబోదని రాష్ట్ర పర్యాటక మరియు క్రీడల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ రావు అన్నారు.రాజమహేంద్రవరం నగరంలో మూడు రోజుల పాటు నిర్వహించిన అథ్లెటిక్స్ ఛాంపియన్స్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆదివారం మంత్రి ముఖ్యఅతిధిగా పాల్గొని పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతి ప్రధానంచేశారు.ఈ సందర్భంగా స్థానిక ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన పోటీలకు రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు ఎమ్.భారత్ సారధ్యం వహించటం,దానికి స్థానికులు,అధికారులు సహకరించారని అన్నారు.గ్రామీణ ప్రాంతాల క్రీడాభిమానులకు ప్రభుత్వం అండగా ఉంటుందని వారిని అన్ని విధాలా ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ మద్య కాలంలో క్రీడలలో పాల్గొని బహుమతులు పొందిన క్రీడాకారులకు కోటి 30 లక్షల రూపాయలు ప్రోత్సాహంగా ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని అన్నారు.గెలుపొందిన వారికి గోల్డ్ బహుమతులు పొందిన వారికి 5 లక్షల రూపాయలు,బ్రౌంన్జు లో మెడల్ సాధించిన వారికి 3 లక్షల రూపాయలు సిల్వర్ మెడల్ సాధించిన వారికి 2 లక్షల రూపాయిలు అందజేయడం జరిగిందని అన్నారు.రాజమహేంద్రవరం విద్య హబ్ గా ఉందని దీనితో పాటు క్రీడల హుబగా తయారు చేయుటకు అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు.క్రీడలు నిర్వహించటం వలన దేశ భక్తి పెరుగుతుందని అన్నారు.క్రీడల ప్రోత్సాహనికి ప్రభుత్వం తో పాటు ప్రజా ప్రతినిధులు,అధికారులు,తల్లిదండ్రులు పూర్తి సహకారం క్రీడాకారులకు అందించాలని అన్నారు.రాజమహేంద్రవరం నగరంలో స్టేడియం అభివృద్ధిని పూర్తి సహకారం అందించా గలమని అన్నారు.ఓ.ఎన్.జి.సి.సంస్థలు వంటివి సమత్సరమునకు కనీసం 5 నుండి 10 మంది క్రీడాకారులను తయారు చేయుటకు సహాకరించాలని అన్నారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు మార్గాని భారత్ రామ్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం నగరంలో అక్టోబరు 4,5,6 తేదీలలో నిర్వహించిన ఈ క్రీడలలో 1200 క్రీడాకారులు పాల్గొన్నారని అన్నారు.మనదేశంలో,రాష్ట్రంలో క్రీడలకు ఇంకా ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉందని అన్నారు.వచ్చే ఒలింపిక్స్ క్రీడలలో మెడల్స్ సాధించే దిశలో మనం ముందుకు వెళ్లాలని తెలిపారు.కేంద్రం క్రీడల కొరకు ఇంకా ఎక్కువ బడ్జెట్ కేటాయించలని కోరతామని రాజమహేంద్రవరం నగరంలో మంచి స్టేడియం నిర్మాణానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నానని అన్నారు.రా బోయే కాలంలో రాజమహేంద్రవరం నుండి జాతీయ,అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేసేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందిని అన్నారు.క్రీడాకారులకు బహుమతులతో పాటు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.కార్యక్రమంలో రాజానగరం శాసన సభ్యులు మరియు కాపు కార్పొరేషన్ ఛైర్మన్ జక్కంపూడి రాజా,సబ్-కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్,కమిషనర్ అభిశక్తి కిషోర్,ఓ.ఎన్.జి.సి.మేనేజరు అనిల్ కుమార్,మాజీ శాసనసభ్యులు ఆర్.సూర్య ప్రకాష్ రావు,బొమ్మన రాజ్ కుమార్,ఆకుల వీరాజు,శ్రీమతి షర్మిల రెడ్డి,రంగారావు,త్రిమూర్తులు,రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.